# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 11 నవంబర్ 2024

Digital Edition


## బోనస్ ఎగ్గొట్టేందుకు కొనుగోళ్లు జాప్యం



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఎగ్గొట్టెందుకు వడ్ల కొనుగోళ్లు చేయకుండా జాప్యం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బ్రోకర్ల నుండి కమీషన్లు దండుకునేందుకు రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. వడ్లు కొనడానికి నొప్పి ఏందని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని మండిపడ్డారు.

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపై కేంద్ర మంత్రి మండిపడ్డారు. ఏం సాధించారని ప్రజా విజయోత్సవ చేసుకుంటున్నారు? అంటూ నిలదీశారు. నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేసినందుకు ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి అంటూ తన దైనశైలిలో అన్నారు.రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే? ఇదేనారైతు ప్రభుత్వమని బండి ప్రశ్నించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే.. బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుండి అప్పు తీసుకుంటే... ఆ డబ్బులకు మిత్తీ కూడా కేంద్రమే వడ్డీ చెల్లిస్తోందని చెప్పారు.

## కేసీఆర్ పగటి కలలు కంటున్నారు



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ స్పందించారు. నాలుగు నెలల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి వచ్చేది తమ ప్రభుత్వమేనని పగటి కలలుకంటున్నారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్లో అద్దంకి దయాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసీఆర్కు అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిన తర్వాత బయటకు వచ్చి తానే తెలంగాణను నిర్మించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మీరు చేసిన అ క్షేత్రాలను కూల్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభత్వం పని చేస్తుందని ఉద్ఘాటించారు. బురదలో, మట్టిలో, ప్రాజెక్టుల్లో కేసీఆర్ అవినీతి చేసినట్లుగా.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. ఇంకా కేసీఆర్ను బరించే ఓపిక తెలంగాణ సమాజానికి ఉందనుకోవడం భ్రమనే అని ఎద్దేవా చేశారు.

## మహారాష్ట్రాలో బీఆర్ఎస్ కు పొలిటికల్గా గ్రౌండ్ లేదు







ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికలపై మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు స్పందించారు. మహారాష్ట్రాలో బీఆర్ఎస్కు పొలిటికల్గా గ్రౌండ్ లేదని అన్నారు. అందుకే మహారాష్ట్ర ఎన్నికల్లో తాము పోటీ చేయటం లేదని స్పష్టం చేశారు. మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంతే డబ్బులు సమకూర్చుతున్నారని హరీశ్రావు విమర్శలు చేశారు.పాలన గాలికి వదిలేసి మంత్రులు రాష్ట్రాల బాట పట్టారు. తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాడు. మహారాష్ట్రాలో ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయం. కాల ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం మా బాధ్యత. నిజాలు చెప్పటానికి మహారాష్ట్రకు వెళ్లిన రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి వచ్చారు. రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్దాలే. రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. గ్యారేజ్కు పోయాయి. రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం. 2లక్షల ఉద్యోగాల కల్పనపై మహారాష్ట్రాలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పారు. విద్యార్థులను వీపులు పగలగొట్టించిన చరిత్ర కాంగ్రెస్ సర్కారి. 40లక్షల మందికి రుణమాఫీ చేశామని రేవంత్ అబద్దాలు చెప్పారు. ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ జరగాల్సి ఉంది. పూర్తి రుణమాఫీ చేసి తీరాల్సిందే. ఒక్కొక్క రైతుకూలీకి రూ. 8వేలు కాంగ్రెస్ సర్కార్ బాకీ ఉంది" అని హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.

## మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదు



ప్రజా గొంతుక డెస్క్ తమది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతాం. షర్మిల అడిగితే భద్రత కల్పిస్తామన్నారు. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అధికారుల మీద చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వైసీపీ హయాంలో ఇరవై ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని పవన్ తెలిపారు. మహిళల భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.అటవీ శాఖకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పవన్ తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని చెప్పారు. అటవీశాఖ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరిచిపోకూడదన్నారు. వివిధ వర్గాల నుంచి అటవీశాఖకు రూ. 5 కోట్ల విరాళం సేకరించి ఇస్తానన్నారు. భవిష్యత్తులో అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులర్పిద్దాం. స్మగ్లర్ల నుంచి అడవుల రక్షణకు ఎలాంటి సహాయమైనా అందిస్తామన్నారు. అటవీశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నది. విధులు నిర్వహిస్తూ 23 మంది ప్రాణాలు కోల్పోయారు. అమరుల స్మరణకు ఫారెస్ట్ ఆఫీస్ బ్లాక్‌లకు వారి పేర్లు పెట్టాలని పవన్ కల్యాణ్ అన్నారు.కేసులు పెడతాం. అధికారులపై చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోబోము' అని హెచ్చరించారు. 20 ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని పరోక్షంగా వైసీపీ నేతలను ఉద్దేశించి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు

## కురుమూర్తి స్వామి దయతోనే సీఎం పదవి





ప్రజా గొంతుక డెస్క్ పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయేనని సీఎం రేవంత్రెడ్డి చెప్పారు.మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్లో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల తిరుపతిగా కురుమూర్తిస్వామిని కొలుస్తారని చెప్పారు. ఇక్కడ దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లేనన్నారు."ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం. దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది. మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్రెడ్డి తెలిపారు.అంతకు ముందు కురుమూర్తిఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.

## నా హృదయాన్ని తాకిన వయనాడ్ ప్రజల ప్రేమ, ఆప్యాయతలు



ప్రజా గొంతుక డెస్క్ వయనాడ్ ప్రజల ప్రేమ, ఆప్యాయతలు నా హృదయాన్ని తాకాయి వయనాడ్ ప్రచారంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక ఫలితంపై అందరి దృష్టి ఉన్నది. ఎందుకంటే అక్కడ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అక్కడ పోటీ చేస్తున్నారు. ఆదివారం ఆమె అక్కడ ప్రచారం నిర్వహించారు. శ్రీ తిరునెల్లి ఆలయంలో ప్రార్థనలు చేసిన అనంతరం రోడ్ షోలో పాల్గొన్నారు. యూడీఎఫ్ అభ్యర్థిగా వయనాడ్‌లో బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. వయనాడు ప్రజలు చూపెడుతున్న ప్రేమ, ఆప్యాయతలు తన హృదయాన్ని తాకాయని ..అది తనకు చాలన్నారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వయనాడ్, యూపీలోని రాయ్‌బరేలీ నుంచి గెలుపొందారు. అనంతరం రాహుల్ వయనాడ్‌ను వదులుకున్నారు. దీంతో అక్కడి నుంచి ప్రియాంక బరిలో దిగారు. ఈ నెల 13న వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక జరగనున్నది.

## బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కి సన్మాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబీ నాగార్జున సాగర్ నియోజక వర్గం :నవంబర్:10



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు లో ఇటీవల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన అంకతి సత్యం ని బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీటీసీవిశ్వనాథుల రాణి రమేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోమటి వెంకన్న ,గాయక వాడ లక్ష్మీనారాయణ, పగిల్ల శివ తుడుమిళ్ళ వెంకటాచారి ,ముక్కు రోజు జ్ఞానేశ్వర చారి ,కొమ్మ గోని శ్రీనివాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

### నారాయణ రెడ్డి విదేశీ పర్యటన



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి

శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికిన విజయ్ రాథోడ్ కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి లండన్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది,ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు హైదరాబాద్ కు చేరుకోగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఘన స్వాగతం పలికారు. ఈ నెల 4వ.తేదీన ఆయన విదేశీ పర్యటన ప్రారంభమైంది 6 రోజుల పాటు లండన్ లో పర్యటించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ఎయిర్ పోర్ట్ కి వెళ్ళి ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగన్.రమేష్. శివ తదితరులు పాల్గొన్నారు

## నవతరం ఆధ్వర్యంలో ముల్లంగి గాబ్రేలుకి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామానికి చెందిన రంగస్థల కళాకారులు ముల్లంగి గాబ్రియేలు ని నవతరం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఇటీవల జరిగిన ఖమ్మం జిల్లా రంగస్థలం కళాకారుడు జిల్లా అధ్యక్షుడిగా నియమించబడ్డ గాబ్రెల్ ని ఎర్రుపాలెం మండల కేంద్రంలో సర్దార్ జమలాపురం కేశ్వర రావు జూనియర్ కళాశాల నందు నవతరం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ నవతరం కార్యదర్శి మేకల రమేష్ వతరం ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు ,గౌరవ సభ్యులు సక్కుర్తి ముత్యాలరావు ,మెసిపోగు యాకోబు గారు ,ముల్లంగి రత్నకుమార్ ,ఉప్పెల్లి జాను నంద్రు పురుషోత్తం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాహాయం



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లిగ్రామపంచాయతీకి చెందిన పాముల వెంకటమ్మ తేదీ9-11-2024 ఉదయం ఆకస్మికంగా మరణించడం జరిగింది ఈ విషయం గ్రామానికి చెందిన మాజీ మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారికి తెలియజేయడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సహాయం ట్రస్ట్ సభ్యుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. మరియు జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి గారు మాజీ మండల్ ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ చిట్టిల యాదయ్య బండ గళ్ళ జంగయ్య మాజీ వార్డ్ నెంబర్ విజయ్ రామచంద్రయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి - శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10 చిక్కిరి శ్రీకాంత్



ఆలయాలను రక్షించుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉంది - శ్రీరాములు అందెలమహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కృష్ణ హోమ్స్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మరియు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై దేవి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క హిందూ ఆలయాలలో మరియు పరిసర ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వరుసగా హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు అలాగే కాలనీ వాసులందరికీ నూతన ఆలయాన్ని నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ , కాలనీ అధ్యక్షులు నరేందర్ ఉపాధ్యక్షులు వెంకటేష్, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.





ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట):

మండల కేంద్రమైన పాపన్నపేట తాజా మాజీ సర్పంచ్ తిమయ్య గారి గురుమూర్తి గౌడ్ గారి అన్న రవేందర్ గౌడ్ కొడుకు వివాహం కొత్తపల్లి అనంత పద్మనాభాస్వామి ఫంక్షన్ హాలో వివాహానికి హాజరై,నూతన వదు వరులను, ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమం లో పాపన్నపేట మాజీ మండల వాయిస్ ఎంపీపీ, పాపన్నపేట డీసీసీబీ చైర్మన్ మల్లేశం, ఏడుపాయల మాజీ చైర్మన్ సతెలి బాలగౌడ్,%దీ=ా% సినియర్ నాయకులు, విష్ణు వర్ధన్ రెడ్డి, పోలీస్ సుదర్శన్ రెడ్డి, కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ కె జగన్నాథం, చంద్రం బాబా గౌడ్, రాయిని గారి సుభాష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా సదర్ ఉత్సవాలు



ముఖ్య అతిథులుగా సేవరత్న అవార్డు గ్రహిత వెన్నె ఈశ్వరప్ప పాల్గొన్నారు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కామన్ పల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదరు ఉత్సవాలు నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవారత్నా అవార్డు గ్రహీత,డాక్టర్.వెన్నె ఈశ్వరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదరు ఉత్సవాలు మన దేశ సంస్కృతి సంప్రదాయంలో భాగమని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు గ్రామాలలో కూడా సదరు ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఉత్సవ నిర్వాహకులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయకుమార్,పిఎస్పిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు గణపురం రాఘవేంద్ర గౌడ్,కులకచర్ల మండల బిజెపి ఉపాధ్యక్షులు పేరుమల వెంకటేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్, ప్రధాన కార్యదర్శి కటాన్పల్లి ప్రవీణ్, స్థానిక నాయకులు బాలకృష్ణ రెడ్డి,స్వామి,రవీందర్ రెడ్డి,నర్సింహా రెడ్డి,బాలు, నర్సిములు,శ్రీనివాస్,బిచప్ప,కేశవులు,యాదవ సంఘ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూల,



సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 10 :



మెదక్ జిల్లా.శివంపేట మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో శివంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శివంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ స్వామి, భానుచందర్, ఉపాధ్యాయులను స్వరూప,పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిసి,రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్




ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు బొబ్బిళ్ళ మురళి నివాసం,బొడ్రాయి పక్కన సిసి,రోడ్డు నిర్మాణ పనులకి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,స్థానిక కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, బొబ్బిళ్ళ మురళి, గోషిక వినయ్, చెరుకు లింగస్వామి, ఉష్కావుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దానవాయిపేట గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లమండల సనాతన ధర్మ కమిటీ ఆధ్వర్యంలో దానవాయిపేట గ్రామంలో అఅభయాంజనేయస్వామి వారి ఆలయ శంకుస్థాపన ఘనంగా జరిగింది. దానవాయిపేట గ్రామస్థులు స్వయంశక్తితో భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. అభయాంజనేయస్వామివారి ఆరడుగుల కృష్ణ శిలా విగ్రహాన్ని శ్రీమాన్ శివ్వారపు వీరభోగాచారిఈశ్వరమ్మ దంపతులు. దేవాలయం అంటే దేవుని యొక్క ఆలయం అని సాధారణ అర్ధం. దేవునిలో లయం అయ్యేంతవరకు మానవాళిని ధర్మబద్ధంగా నడిపించే సాధనం అని మరొక అర్ధం.ప్రస్తుత పరిస్థితులలో అలాంటి దేవాలయం ప్రతిమారుమూల గ్రామంలో ఏర్పాటు చేసుకోడం అత్యవసరం.ఈ అవసరాన్ని గుర్తిస్తూ చర్లమండలంలోని ప్రతిగ్రామంలో ఆంజనేయ స్వామివారి ఆలయం లేదా ముత్యాలమ్మవారి ఆలయం తప్పనిసరిగా వుండాలని చర్లమండల సనాతన ధర్మ కమిటీ సంకల్పించడం జరిగింది.ఈ సంకల్పానికి తొలిమెట్టు దానవాయిపేట గ్రామంనుండి మొదలవడం చాలా సంతోషం.ఈ కార్యక్రమంలో చర్లమండల సనాతన ధర్మ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది.చర్లమండలంలోని భక్తులందరూ చర్లమండల సనాతన ధర్మ కమిటీగా ఏర్పడి సనాతన ధర్మ అభివృద్ధి కి కృషి చేస్తున్న అందరికీ అభినందనలు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

ముఖ్య అతిథిగా కూన శ్రీశైలం గౌడ్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం,షాపూర్ నగర్ డివిజన్ల శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం గాజులరామారం వీనస్ ఎన్క్లేవ్ లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వన సమారాధన మహోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆశీస్సులు అందరికీ కలగాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాసా శ్రీనివాసులు గుప్తా, సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తా, బచ్చు వంశీ గుప్తా, ,శేఖర్ గుప్తా వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీష్ గుప్తా, జనరల్ సెక్రెటరీ ఉప్పలయ్య గుప్తా, ప్రెసిడెంట్ ఉప్పల నాగరాజు గుప్తా, సెక్రెటరీ ఆకుల ప్రసాద్ గుప్తా, ట్రెజరర్ వీవీఎస్ మూర్తి గుప్తా, చంద్రశేఖర్ గుప్తా, వేణుగోపాల్ గుప్తా, ఆకుల ప్రభాకర్ గుప్తా, రాధాకృష్ణ గుప్తా,హర్షణ్ గుప్తా, సంతోష్ గుప్తా తదితర ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న బాధితునికి ఎల్ఓసి ద్వారా రెండు లక్షల

### రూపాయలు అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్10
చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం పరిధిలోని సుభాన్ పూర్ గ్రామానికి చెందిన షేక్ సమీద్ తండ్రి షేక్ యూసుఫ్ గతకొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు సమీద్ మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నడు. ఆర్థిక పరిస్థితులు బాగోలేదని స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసి విన్నవించగా ఎల్ ఓ సి ద్వారా రూ 2.00.000/- అక్షరాల రెండులక్షల రూపాయలు మంజూరు చేయించి లబ్ధిదారులకు అందజేశారు మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిలబ్ధిదారు మాట్లాడుతూ :- పిలిస్తే పలికే అమ్మ లాంటి మనసున్న మహారాణి మా సబితమ్మ మాకు ఇలా సమస్య ఉందని చెప్పిన వెనువెంటనే సంబంధిత డాక్టర్లకు ఫోన్ చేసి సమీద్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అలాగే రెండులక్షల రూపాయలు మంజూరు చేశారు మేము జన్మాంత రుణపడి ఉంటామన్నారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 10



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి, నేరేడుపల్లి, శాయంపేట,మందార పేట పెద్దకోడపాక,గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని రైతులకు సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి గ్రేడ్ ఏ రకం రూ. 2320 ఇస్తుందని సన్న రకం ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు ధాన్యం కాంటాలు చేసేటప్పుడు రైతుల దగ్గర అధికంగా కాంట చేయవద్దని మిల్లు యజమానులు మ్యాచర్ రాలేదని అధికంగా కాంటాలలో తేడా చేస్తే మాకు కలెక్టర్లకు తెలియజేయవచ్చునని అలాంటి మిల్లులపై చర్యలు తీసుకుంటామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు గురి చేయవద్దని రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ,ఎంపీడీవో ఫణి చంద్ర, ఏవో గంగా జమున,అధికారులు మరియు మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్(బుజ్జన్న),డైరెక్టర్ వైద్యుల వెంకటరాజిరెడ్డి,సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి జంగారెడ్డి యూత్ అధ్యక్షులు సాధు నాగరాజు,నాయకులు ముస్కుల నరేష్ రెడ్డి కార్యకర్తలు రైతులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సింగిల్ విండో చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పిఏసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏఎంసీ చౌటుప్పల్ తాలసింగారం పంతంగి అంకిరెడ్డిగూడెం గుండ్లబాయి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మరియు జిల్లా సహకార అధికారి ఎన్ శ్రీధర్ కలిసి సందర్శించారు. రైతుల నుండి కొనుగోలు గురించి కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకొని తాలు పట్టుకోవాలనీ సూచించారు ఎండ బెట్టుకొని తాలు పట్టుకున్న రైతుల ధాన్యాన్ని ఏఈఓ ధ్రువీకరణ చేయించి కాంట వేయించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ప్రభుత్వ ఇచ్చినహామీలుఅమలుచేయాలి:

ఆమ్‌ఆద్మీపార్టీ డిమాండ్ , నేలకొండపల్లి:
ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



ఏడాది పూర్తి అవుతున్నందున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కిచ్చిన వాగ్ధానాలు నెరవేర్చాలని ఆమ్‌ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా కమిటీ కోరింది.ఆదివారం స్థానిక నేలకొండపల్లి లో ఆప్ జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు అద్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆమ్‌ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఏడాది కావస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు విషయాలు మినహాయించి చేసిన వాగ్దానాల అమలులో వైఫల్యం కనిపిస్తుందని అన్నారు . ఖమ్మం జిల్లా లో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు వాగ్దానం వెంటనే అమలు పరచాలని కోరారు.రుణ మాఫీ ప్రక్రియ లో జాప్యం తగదని పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకూరెండులక్షల రూపాయల రుణమాఫీ చేయాలని కోరారు.జిల్లాలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను అటాచ్ మెంట్ పేరుతో దౌర్జన్యాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్తి , ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని,రైతులు సన్న ఓడ్లకు 500/రూపాయల అదనపు ఇన్సెంటివ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిల్లీలో కేజ్రీవాల్ పై బిజెపి భౌతిక దాడులకు దిగడాన్ని ఆపార్టీ పిరికి చర్యగా అభివర్ణించారు.సమావేశం కేజ్రీవాల్ పై దాడులను ఖండించింది.జిల్లాలో ఆమ్‌ఆద్మీపార్టీ సభ్యత్వం క్యాంపెయిన్ చేపట్టాలని,పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని ఆప్ జిల్లా కమిటీ నిర్ణయించింది.ఈజిల్లాకమిటీ సమావేశం లో జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు,,ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్, , ఆప్ సోషల్ మీడియా ఇన్చార్జి సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రజా సేవలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్.

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇంఛార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి కాలనీలు బస్తీలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం పలు వివాహ వేడుకల లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మట్టికి ప్రాణం పోసే గొప్పవారు శాలివాహనులు

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 – చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో ఆదివారం నిర్వహించిన కుమ్మర (శాలివాహన) కార్తీక వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మట్టికి ప్రాణం పోస్తూ కుండలను తయారు చేయడమే కాదు కధన రంగంలో తమ పరాక్రమాన్ని చాటిన వంశం శాలివాహన వంశం అని అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారుఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుమ్మర (శాలివాహన) సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, ఉపాధ్యక్షులు ఆర్. వీరేశం, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు రాజవరపు శివన్నారాయణ, అధ్యక్షులు బాపనపల్లి నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజవరపు శివప్రసాద్, కాశయ్య, కోశాధికారి పి. రాజు (శిల్పి), సంయుక్త కార్యదర్శి కె. రాధాకృష్ణ, శాలివాహన కుల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్ బాల్ జిల్లా జట్టుకు ఎంపికైన
## పిట్టలగూడెం మైనారిటీ
## గురుకుల కళాశాల విద్యార్థి.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండలం పిట్టల గూడెం మైనారిటీ బాలుర గురుకుల కళాశాల విద్యార్థి ఫయాజ్ మాలిక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్ బాల్ జట్టుకు ఎంపికయ్యాడు.శనివారం నల్లగొండ లోని డాన్ బోస్కో కళాశాలలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-19 పోటీల్లో ఫయాజ్ మాలిక్ ప్రతిభ కనబరిచాడు.జిల్లా జట్టుకు ఎంపికైన ఫయాజ్ మాలిక్ ను కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్,డిప్యూటీ వార్డెన్ సయ్యద్ మియా,అధ్యాపకులు గోవర్ధన్, వేణుగోపాల్,వెంకన్న,పిఈటీ శ్రీను,హెల్త్ అసిస్టెంట్ శ్రీనయ్య లు అభినందించారు.

## టీఎస్ యుటిఎఫ్ గుర్రంపోడు
## మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుర్రంపోడు మండల నూతన కమిటీని శనివారం రోజు నల్గొండలోని యుటిఎఫ్ భవన్లో జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. మండల అధ్యక్షులుగా కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా భూతం సైదులు, ఉపాధ్యక్షులుగా ఏ.యాదగిరి, మహిళా ఉపాధ్యక్షులుగా పి. విజయనిర్మల, కోశాధికారిగా ఎం సురేష్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు , ఎన్నికల అధికారిగా జె. అరుణ, శేఖర్ రెడ్డి, పి. శ్యాం కుమార్, గ్యార నరసింహ సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ మృతి పట్ల సంతాపం
## తెలిపిన నాయకులు...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..



మండలంలోని కాచారం మాజీ సర్పంచ్ సైదులు అమ్మ బుజ్జవోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది సమాచారం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కంచర్ల విజేందర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు కార్యక్రమంలో గుర్రంపోడ్ మాజీ సర్పంచ్ సయ్యద్ మియా , మోసంగి మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ ,ఎండి సుభాన్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు
## కేంద్రాలను సందర్శించనున్న
### రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ సోమవారం ఉదయం 10:30 కు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు చౌటుప్పల్ మండలంలోని జై కేసారం లో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలను సందర్శించి రైతులతో వరి ధాన్యం కొనుగోలు గురించి మరియు క్వింటాలకు 500 బోనస్ పై చర్చించడం జరుగుతుంది. ఈ పర్యటనలో రైతులు మరియు భాజపా శ్రేణులు పాల్గొనవలసిందిగా పత్రిక ముఖంగా తెలియజేయుచున్నాము.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి , చౌటుప్పల్ బిజెపి మండల అధ్యక్షులు చినుకన మల్లేష్ యాదవ్ , చౌటుప్పల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి , చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి , లగ్గోని పాండు , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతి శేఖర్, పగిళ్ల కిరణ్ కుమార్ రెడ్డి , జక్కలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలుమనలోసామాజికస్పృహ ఐక్యతనుపెంపొందిస్తాయి

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంయుక్త ప్రథమ ఆర్యవైశ్య కార్తీకమాస సమారాధన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వనభోజనాలు మనలో సామాజిక స్పృహ, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు పగిడి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్త, ప్రెసిడెంట్ ఉప్పల్ రమేష్ గుప్త, ఇంద్రసేనా గుప్త, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు వాస శ్రీనివాసులు,సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ గుప్తా, ఆకుల ప్రసాద్, ఆకుల ప్రభాకర్ గుప్త, మదిరాల శేఖర్, దేవరశెట్టి జగదీష్, బీరెల్లి వేణుగోపాల్, బివిఎస్ఎన్ మూర్తి, బచ్చు వంశి, చేవూరి సంతోష్, విజయ్ భాస్కర్, బీరెల్లి చంద్రశేఖర్ గుప్తా, గట్టు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరపయ్యకు బీపీ నాయక్ ఘన నివాళి

తిరుపయ్య మరణం పార్టీకి తీరనిలోటు, ఆయన ఆశయాలను కొనసాగిస్తాం.
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




బోనకల్ మండలం చిరునోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కురువృద్ధుడు తెల్లబోయిన తిరపయ్య కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్. ఆదివారం తెల్లవారుజామున తెల్లబోయిన తిరపయ్య (100) మరణించారన్న వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి అతని మృతదేహాన్ని బీపీ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తిరుపయ్య కుటుంబ పెద్ద మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీకి కురువృద్ధుడు, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలియజేశారు. అలాంటివారు ఈ లోకాన్ని విడిచి వెళ్లడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవ్వాలి, ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యం ద్వారా మంచి జరగాలి గాంధీ కుటుంబం నుండి రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలన్న ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. బీపీ నాయక్ వెంట మాజీ సర్పంచ్ మూలకారపు రవి మాజీ ఉపసర్పంచ్ ఆముదాల పుల్లారావు గ్రామ శాఖ అధ్యక్షులు గూడా నర్సి శాస్త్రి పార్టీ సీనియర్ నాయకులు పోగు కుటుంబరావు మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిర్ర ఆదిలక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు చావల రాజేష్ ఆముదాల వెంకటేష్, కార్తీక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే ను
### పరిశీలించిన తహసిల్దార్. ఎంపీడీవో

వలిగొండ నవంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని వేములకొండ అరూరు గ్రామాలలో ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్యుమ రేటర్లకు. సలహాలు సూచనలు చేసిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులను
## ఆశీర్వదించిన
## మందకృష్ణ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్




బోనకల్ మండల కేంద్రంలో మరీదు కృష్ణయ్య నాగమ్మ దంపతుల కుమారుడు గురుదత్తు గౌడ్ ఏలూరు జిల్లా నూజివీడు మండలం సుంకొల్లు గ్రామ వాస్తవ్యులు కొనకాల నాగమల్లేశ్వరరావు - చెన్నకృష్ణమ్మ దంపతుల కనిష్ట పుత్రిక లీనారాయ్ తో ఘనంగా వివాహంజరిపించినారు.. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎంఎస్పి డివిజన్ నాయకులు కోట హనుమంతరావు సీనియఅర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి సైదులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ మంద అశోక్. మాజీ జెడ్పిటిసి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు కొండ తేళ్లూరి రమేష్ అంతోటి ముత్తుస్వామి ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్ సి ఇరుగు పుల్లారావు.మంద గురునాధరావు తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం
## తెలంగాణ రాష్ట్రం జనరల్
### సెక్రెటరీగా ఎరుకలి బాలకృష్ణ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 10

అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్రం జనరల్ సెక్రెటరీగా మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎరుకలు బాలకృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్స్ దేవరకొండ వెంకటేశ్వర్లు,గుబ్బల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎరుకలి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ఎస్సీ, ఎస్టీ,ఆదివాసి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.బహుజన భావజాలంతో స్థాపించబడిన మొట్టమొదటి ఆదివాసి ఉద్యోగుల సంఘం ఇదేనని,బహుజన నినాదంతో ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ఎప్పటికీ పనిచేస్తుంది అని అన్నారు. నాపై నమ్మకంతో అఖిలభారత ఆదివాసి ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమించిన దేవరకొండ వెంకటేశ్వర్లు, గుబ్బల నాగేశ్వరరావు రావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.వారి సూచనలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బహుజనుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు.

## రుసుంపల్లి గ్రామంలో రెండవ
## రోజు సర్వే ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 10

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రుసుంపల్లి గ్రామంలో రెండవ రోజు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ప్రారంభం చేయడం జరిగింది. గ్రామంలోని ప్రజల ఇండ్ల దగ్గరకు ఎన్యుమరేటర్లు గ్రామ సాయకులను తీసుకొని పోయి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని రకాల సమాచారం రాసుకుంటున్నారు.సర్వేలో ఎన్యుమరేటర్ పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు సహాయకులు జోగు వెంకటేష్ ప్రజలు సమాచారం ఇయ్యడంలో పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు.

## శివంపేట మండల సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అబ్దుల్ అజీత్:



యధావిధిగా కొనసాగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ అజీజ్ గోవిందు చారి పేర్కొన్నారు.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 10:

మెదక్ జిల్లా. శివంపేట మండల సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ సమావేశంలో భాగంగా కొందరు ప్రెస్ క్లబ్ సభ్యులు క్రమశిక్షణ చర్యల పాల్పడుతున్న నేపథ్యంలో రిపోర్టర్ వృత్తికి చెడు పేరు తీసుకొస్తున్నడంతో ప్రెస్ క్లబ్ నుంచి కొందరు సభ్యులను ప్రెస్ క్లబ్ మెజార్టీ సభ్యుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ లో నుంచి తొలగిస్తూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. తొలగించిన వారిలో బాసంపల్లి నర్సింలుగౌడ్, రాజుపేట నగేష్, ఖదీర్, పద్మ చారి,బాలు నాయక్, రాజపేట శ్రీకాంత్, ప్రవీణ్,కొంతాన్ పల్లి సత్యనారాయణ, కొండ సంపత్,వీరికి సీనియర్ ప్రెస్ క్లబ్ తో ఎలాంటి సంబంధం లేదు. కాగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. యధావిధిగా కొనసాగే ప్రెస్క్లబ్ సభ్యులు అధ్యక్షులుగా అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శిగా వడ్ల గోవిందుచారి, ఉపాధ్యక్షుడు సానే ఆనంద్, కోశాధికారిగా షబ్బీర్, సలహాదారునిగా గణేష్, కార్యవర్గ సభ్యులుగా దొడ్ల సంతోష్ కుమార్, శెట్టిపల్లి వెంకటేష్, పబ్బ సందీప్ ఉన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఆదివారం వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభకార్యాలు, అయ్యప్ప స్వామి పడి పూజ, సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సంధర్భంగా వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నున్నూరి నర్సిరెడ్డికి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



టీ టీ డీ బోర్డు మెంబర్ గా నియమితులైన తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు న్నున్నూరి నర్సిరెడ్డి ని పుష్ప గుచ్చెం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీ డా వాసిరెడ్డి రామనాథం రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మధిరనియోజక వర్గ టీడీపీ అడ్ హాక్ కమిటీ సభ్యులు దోమందుల సామేల్ మరియు టీడీపీ అడ్ హాక్ కమిటీ సభ్యులు రావుట్ల సత్యనారాయణ సీనియర్ టీడీపీ నాయకులు గూడూరు వెంకటేశ్వరరెడ్డి బాగం రమేష్ ఎల్ బి నగర్ నియోజకవర్గ అడ్ హక్ తాటికొండ స్వాతి చౌదరి దేవరకొండ మోహనరావు వరుకొంటి రవి బి రాయప్ప తదితరులు.

## చికెన్ సెంటర్లలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పట్టణంలోని చికెన్ సెంటర్లలో మున్సిపల్ కమీషనర్ ఏ. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు నిర్వహించనైనది.. పరిశుభ్రత పాటించని, నిల్వ ఉంచిన చికెన్ అమ్ముతున్న పలు చికెన్ సెంటర్లకు జరిమానా విధించడం జరిగింది. మరియు అన్ని చికెన్ సెంటర్ల యజమానులకు పరిశుభ్రత పాటించాలని, ఎలాంటి నిల్వ ఉంచిన చికెన్ అమ్మరాదని, ప్రజారోగ్యం పట్ల బాధ్యత వహించాలని తెలుపుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ జగదీశ్వర్ గౌడ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో

### డాక్టర్ పోతుగంటి వీరాచారికి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో 32 ప్రపంచ రికార్డులుసాధించిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు సంస్కృతి సామాజిక సేవా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం మరియు శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో గోదావరి కవనోత్సవం, 141వ జాతీయ శతాధిక సమ్మేళనం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సెమినార్ హాలు నందు తెలుగు భాష ఔన్నత్యాన్ని విశిష్టతను ప్రతిబింబించేలా తెలుగు భాష వికాసానికి దోహదపడే సాహిత్య సదస్సును కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత,సామాజిక కార్యకర్త డా. పోతుగంటి వీరాచారి పాల్గొని కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరాచారిని, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఆచార్య ప్రొఫెసర్ జ్యోతిర్మయి, రిజిస్టర్ ఆచార్య డాక్టర్ సుధాకర్, కన్వీనర్ తర్పట్ల సత్యనారాయణ, అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి గార్ల చేతుల మీదుగా పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా శాలువతో సత్కరించి మెమోటో ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.మాడుగుల జార్జ్ కుమార్, రాజేంద్రప్రసాద్, శివరాత్రి వెంకన్న, చిట్యాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మజాగారణ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రథయాత్ర ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ధర్మజాగరణ సమితి జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం సనాతన ధర్మం కోసం రథయాత్రను రాయికల్ పట్టణం లో ప్రారంభించారు ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ నాథ ఆలయం నుండి రథంపై పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు వేద పండితులచే పూజలు జరిపి ప్రారంభించారు ఈ రథయాత్ర ఈరోజు నుండి ఈనెల 31 వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామాల్లో ఉంటుందని హిందూ ధర్మజాగరణ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి జిల్లా ప్రముఖ్ వేముల రాంరెడ్డి, జిల్లా పూర్తి సమయ ప్రముఖ్ సిద్ధంశెట్టి మహేష్,హిందు వాహిని ప్రాంత సహ సంపర్క్ ప్రముఖ్ వేముల సంతోష్ జీ,విశ్వ హిందూ పరిషత్ జిల్లా సత్సంగ్ ప్రముఖ్ కాయితి గంగాధర్, రాయికల్ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, రాయికల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, తుమ్మల సదాశివరెడ్డి పందిరి లక్ష్మీనారాయణ కొడిమ్యాల రామకృష్ణ రవి చింత రాజేష్,ఆవుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ఆనగంటి వెంకటేష్ వలిగొండ నవంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో యూత్ డిక్లరేషన్ ఐదు అంశాల మీద ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు ఇచ్చిన హామీలను యూత్ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేసిన పరిస్థితి కనిపించడం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు ఆదివారం వలిగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో డివైఎఫ్ఐ జిల్లా మహాసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులంతా ఎన్నో ఆశలతోటి కాంగ్రెస్ ప్రభుత్వంనీ. అధికారంలో తీసరావడంలో సర్వ ప్రయత్నాలు చేసి అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు కానీ నేటికీ ఒక్క హామీ.కూడా అమలు జరగలేదన్నారు ఈ మహాసభల్లో భవిష్యత్తు యువజన ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం కోసం పాలక ప్రభుత్వాలు యువతకిచ్చిన హామీల అమలు కోసం పోరాటాల రూపకల్పన చేయడం జరిగిందన్నారు ఈ మహాసభలో నాయకులు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి. ప్రజా సంఘాల నాయకులు మాటూర్ బాలరాజ్ మద్దెల. రాజయ్య సిర్పంగి స్వామి తుర్కపల్లి సురేందర్ డివైఎఫ్ఐ నాయకులు నాగటి ఉపేందర్ .పల్లె మధు, కృష్ణ కవిడే సురేష్ ఎండి ఖయ్యూం ఉప్పలపల్లి బాలకృష్ణ దయ్యాల మల్లేష్ చిన్న రాజేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జ్ఞానబోయిన యాదగిరి రత్నం శ్రీకాంత్ మెట్టు శ్రావణ్ బోనగిరి గణేష్ వడ్డేమోను. విప్లవ్ సుర్వి కిరణ్ దుబ్బాక జగన్ తదితరులు పాల్గొన్నారు

## ఆ సోయి ఇద్దరికీ లేదు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి కీలక వాక్యాలు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

రైతులకు మేలు చేయాలనే బీఆర్ఎస్, బీజేపీనేతలకు లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి విమర్శించారు.అదివారం ఆమె ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి తో మాట్లాడారు. డిసెంబర్‌లోపు మరో రూ.10 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతులకు న్యాయం చేయాలనే సోయి లేదని అన్నారు. కనీసం చేస్తుంటే మద్దతు ఇవ్వకపోగా. విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతోనే హంగామా చేస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలుకు రూ.30 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రైతుల గురించి బీజేపీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో అన్ని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా బీజేపీ ఎందుకు మద్దతు ధరపై చట్టం చేయలేదని అన్నారు. 30 శాతం తేమతో ధాన్యం కొనుగోలు చేసేలా రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని హితవు పలికారు. రాష్ట్రంలో కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

## మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 10 :

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాలే మేరకు పోలీస్ కళాబృందమ మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, బాలల అక్రమ రవాణా, మహిళా రక్షణ కోసం తీసుకొస్తున్న చట్టాలు, రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.భానుమతి, మంత్రాలు మూఢనమ్మకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోంపేట పోలీస్ శాఖ, మరియు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లయన్స్ క్లబ్బుకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంస పత్రం




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

మండల పరిధిలోని నరసయ్యపల్లి గ్రామం స్థానిక ఫోటోఫామ్ లో ఆదివారం “లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్” మిషన్ 1.5 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా 15 లక్షల మంది లయన్స్ క్లబ్ సభ్యుల సభ్యత్వ నమోదు చేరుకోవడమే లక్ష్యంగా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను చేర్పించి సభ్యత్వ నమోదుకు కృషి చేసినందుకుగాను అభినందనలు తెలియజేస్తూ.. ‘లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్’ సర్టిఫికెట్లను క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య , మాటేటి శ్రీనివాస్ లకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు.

ఇప్పటివరకు.18వేల700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ. మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి. రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు. ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):





జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్. రాజ్ తెలిపారు,ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. , జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు,కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ప్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ స్పందించారు. నాలుగు నెలల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి వచ్చేది తమ ప్రభుత్వమేనని పగటి కలలుకంటున్నారని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అన్ని వ్యవస్థలను విధ్వంసం చెసిన తర్వాత బయటకు వచ్చి తానే తెలంగాణను నిర్మించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మీరు చేసిన అవినీతి క్షేత్రాలను కూల్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభత్వం పని చేస్తుందని ఉద్ఘాటించారు. బురదలో, మట్టిలో, ప్రాజెక్టుల్లో కేసీఆర్ అవినీతి చేసినట్లుగా.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. ఇంకా కేసీఆర్‌ను బరించే ఓపిక తెలంగాణ సమాజానికి ఉందనుకోవడం భ్రమనే అని ఎద్దేవా చేశారు. కూల్చడానికి కాదు నిర్మించడానికి అని కేసీఆర్ అంటుంటే విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ కూల్చిన వ్యవస్థలకు పునర్జీవం పోయడమే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్ ను పునర్నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు.మూసీని ప్రక్షాళన చేయడం కోసం అక్కడ ఉన్న ప్రజలకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ పేర్కొన్నారు.కేసీఆర్ ఏమన్నారంటే…'రౌడీ పంచాయితీలు చేయడం మాకూవచ్చు. తిట్టడం కూడా వచ్చు. ఈరోజు తిట్టడం మొదలు పెడితే.. రేపటి వరకు తిడతా నేను" అని మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలకు సేవ చేసే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం ప్రజలను కాపాడాలే తప్ప.. భయపెడతారా అని కేసీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఈ 11 నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారమిచ్చింది కూల్చడానికి కాదని, నిర్మించడానికని అన్నారు. ప్రభుత్వం అంటే.. అందరినీ కాపాడుకోవాలని, పిచ్చిపిచ్చిగా మాట్లాడటం కాదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మించాలని కేసీఆర్ హితవుపలికారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వందశాతం మనమే అధికారంలోకి రాబోతున్నామని అన్నారు. అందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. మనమంతా కష్టపడి పనిచేయాలని సూచించారు. అధికారంలోకి రాగానే వాడిని లోపలేయాలి.. వీడిని లోపలేయాలని చూడబోమని కేసీఆర్ స్పష్టం చేశారు.

# దైవ కృప అనాధ ఆశ్రమంలో ఘనంగా

## పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న ధర్మేశ్వరరావు







ముఖ్య అతిథిగా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్‌ల ప్రజా గొంతుక / తెలంగాణ బ్యూరో

మహబూబాబాద్ జిల్లాలో నవంబర్ 10న, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పి. ధర్మేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా దైవ కృప అనాధ ఆశ్రమంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికీ అరటి పండ్లు, బిస్కెట్లు, స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ వేడుకలో జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను అనాధ పిల్లల సమక్షంలో జరపడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఆయన అన్నట్లు, పుట్టినరోజు వేడుకల సందర్భంలో అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం, అన్నదానం, విద్యా సహాయం వంటి కార్యక్రమాలను నిర్వహించడం మనందరి బాధ్యత అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ మురళి, కమిటీ సభ్యులు శ్రీరామ్ ప్రసాద్, బండమీది సంపత్, రాజశేఖర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, కేసముద్రం మండల జనరల్ సెక్రటరీ నవీన్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యులు వాణి, స్నేహలత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా నీలిమ, చంద్ర ప్రకాష్, మనీ ప్రకాష్, శశిధర్, విద్యార్థినులు, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గోట్లకొండ లంబాడి తండాల్లో మెరిసిన వకీల్ సాబ్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల శివారు అజ్మీర మంగ్యతండా గ్రామపంచాయతీ మామిడి తోట తండాకు చెందిన మాలోతు వెంకన్న జాదవ్ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి పూర్తిచేసుకుని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి తో న్యాయావాదిగా ప్రమాణస్వీకారం చేశారు ఇటు చదువుకుంటూ రాజకీయంగా క్రియాశీలక పాత్ర పోషిస్తు తల్లిదండ్రులు మాలోతు అమ్మి , దల్ సింగ్ నాయక్ ,కూలి పనులు చేసుకుంటూ మాలోతు వెంకన్నను ఉన్నత చదువులు చదివించారు మాలోత్ వెంకన్న తన తల్లిదండ్రులు పడుతున్నటువంటి కష్టాలను కన్నీరు చూసి కష్టపడి న్యాయవాదిగా విజయం సాధించారు వెంకన్న తల్లిదండ్రుల పరిస్థితి రెక్క ఆడితే గాని డొక్కా నిండని పరిస్థితి బాల్యం నుండి మాలోతు వెంకన్న నాయక్ రెడ్ల వాడలో ఉన్న గవర్నమెంట్ స్కూల్లో 7 ఏడవ తరగతి వరకు చదివి ఆ తర్వాత విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి స్కూల్ టాపర్ గా నిలిచినాడు ఆ తర్వాత పై చదువుల కొరకు హనుమకొండ లో త్రిశూల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించారు ఆ తర్వాత ఎంసెట్ ఎగ్జామ్ రాసి ర్యాంకు సాధించి రంగారెడ్డి జిల్లాలో మల్లారెడ్డి కాలేజీలో సీటు సాధించాడు అదే కాలేజీలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ లో బీటెక్ పూర్తి చేశాడు ఆ తర్వాత పీజీసెట్ ఎగ్జామ్ రాసి కాకతీయ యూనివర్సిటీ వరంగల్ పీజీ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ సీటు సాధించాడు ఇలా చదువుకుంటూనే ఎన్నో రకాలైన సోషల్ ఆక్టివిటీస్ చేస్తుగిరిజన సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తు ఏ గిరిజన బాలిక మీద అత్యాచారం జరిగిన అఘయిత్యం జరిగిన మర్డర్లు జరిగిన గ్యాంగ్ రేప్లు జరిగిన ప్రశ్నించడంలో ముందుండి న్యాయం కోసం పోరాడే వాడు అతని పట్టు దల పోరాటాన్ని చూసి ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రెసిడెంట్ జాటోతు కిషన్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు గా వెంకన్నను నియమించారు గిరిజనుల పట్ల ప్రశ్నిస్తూనే తమ గ్రామ సమస్యల మీద దృష్టి పెట్టి అప్పుడు ఉన్నటువంటి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు నెక్కొండ పార్టీ అధ్యక్షులు సంఘాన్ని సూరన్నను కలిసి నెక్కొండ మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు ఇటు రాజకీయంగా ఎక్కడ అన్యాయం జరిగినా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తూ న్యాయం కోసం పోరాటం చేసేవారు గిరిజన బిడ్డల సమస్యలు తెలుసు కాబట్టి గిరిజనుల సమస్యల తరపున వచ్చే కేసు లను ఉచితంగా వకాలాత్ చేసేవారు ఇందుకు తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు మాలోతు వెంకన్న జాదవ్, మాట్లాడుతూ గిరిజన బిడ్డలు వివిధ రంగాలతో పాటు చాలామంది న్యావాదిగా తయారు కావాలని తన వంతు సలహా సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు

# ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

## సర్వేలో అన్ని వివరాలు సేకరించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రోజువారి నివేదికలను నిర్ణీత సమయంలోగా అందించాలి.ఎన్యుమేరేటర్స్ లకు పూర్తి అవగాహన వచ్చేవరకు సూపర్వైజర్స్ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):





ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు, ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయనక్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రధమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కడ్బందీగా నిర్వహించాలన్నారు.ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే సాయంత్రం ఐదు గంటలకు గూగుల్ షీట్ లో అప్లోడ్ ప్రారంభించాలని.. సాయంత్రం 6 గంటలకు పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి అందాలన్నారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపాధ్యాయులుగా పని చేసిన వారందరూ తమ పేరు నమోదు చేసుకోవాలి

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు బెక్కంటి ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 398 వేతనం తో పనిచేసిన స్పెషల్ టీచర్లందరూ వెంటనే తమ పేరును జిల్లా స్పెషల్ టీచర్ లిస్టులో వెంటనే నమోదు చేసుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, అవార్డు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.?398/-వేతనంతో స్పెషల్ టీచర్లుగా పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుచేయాలనీ ప్రభుత్వానికీ అన్ని ఉపాధ్యాయ సంఘాల ద్వారా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన తమ విన్నపవాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ఉపాధ్యాయులకు న్యాయం జరగలేదని బెక్కంటి ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వటం జరిగిందని, కానీ తెలంగాణలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు నేటికీ ఇవ్వకపోవడం, తెలంగాణ లో స్పెషల్ టీచర్ల పాలిటి శాపంగా మారిందని బెక్కంటి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యేక ఉపాధ్యాయులందరూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని మన సమస్యను మనమే మనమే పరిష్కారం చేసుకుందామని జిల్లాలో ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయులందరకు బెక్కంటి పిలుపునిచ్చారు. ప్రముఖ ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘానికి అయినా పోరాట పటిమతో వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర నాయకత్వాన్ని అందించింది ఉమ్మడి ఖమ్మం జిల్లా అని అది దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి లిఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి శ్రీకారం చుట్టాలని ప్రత్యేక ఉపాధ్యాయులను బెక్కంటి ఆహ్వానం పలుకుతున్నారు.ప్రత్యేక ఉద్యోగులుగా పని చేసి ఉంటే వెంటనే మీ మీ సమాచారాన్ని బెక్కంటి శ్రీనివాసరావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు 98483513 70 లేదా 939698 2375కు మెసేజ్ పెట్టాలని కోరారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్10 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామం మాజీ సర్పంచ్ మద్ది సురేఖ తండ్రి ఇటీవల పరమపదించరని తెలిసి కర్మాన్ ఘాట్ లోని వారి స్వగృహం లో జరిగిన ద్వాదశ దశదినకర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి , మహేశ్వరం నియోజవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి , వీరితోపాటు సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సూరెడ్డి కృష్ణారెడ్డి,పరిగి రాఘవేందర్ రెడ్డి తదితరులు

## తెలంగాణ ఉద్యమకారుడికి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ




ప్రజా గొంతుక /కేసముద్రం /నవంబర్/10

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామం వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కు ఇటీవల అపెండిక్స్ సర్జరీ కావడంతో వైద్యం అనంతరం విషయం తెలిసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యాన్ని కల్పించారు ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంటలి ఎస్ జి ఎఫ్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ సభ్యులు



వలిగొండ నవంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన కీటెక్ ఇంటర్నెట్ సంస్థ యాజమాని మరియు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ సభ్యులు మల్లం వెంకటేశం , కావ్య, గార్ల వివాహం రామన్నపేట జెపి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈ వివాహానికి హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు పోలేపాక బిక్షపతి, నాగేల్లి వలి, ఉప అధ్యక్షులు డా, దయ్యాల వెంకటేశం, ఎమ్మే లింగస్వామి బాలగోని మధు, హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## ఉండ్రుగొండను ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

ఉండ్రుగొండ లక్ష్మినర్సింహ్మస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్ అన్నారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తియాదవ్, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఆదుర్తి రామయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం రవిచంద్రలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి రమణీయతతో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించారని దీంతో ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు నూతన అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నామని త్వరలో ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ వరకు అభివృద్ధి పనులు మొదలు పెట్టి జనవరిలో పెద్ద ఎత్తున మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి కోరుకొని అందుకు ఆలోచించే వారితో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి టూరీజం అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఆయనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రముక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సద్దుల చెరువు మినీట్యాంక్బండ్కు నిధులు కేటాయించి నూతనంగా డబుల్ బోట్లను తీసుకొచ్చామని ఇందులో పైన కింద ఒకేసారి 150మంది ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, దేవిరెడ్డి రవిందర్రెడ్డి, రాచర్ల కమలాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, ఆకారపు మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఉండ్రుగొండను ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

ఉండ్రుగొండ లక్ష్మినర్సింహ్మస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్ అన్నారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తియాదవ్, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఆదుర్తి రామయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం రవిచంద్రలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి రమణీయతతో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించారని దీంతో ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు నూతన అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నామని త్వరలో ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ వరకు అభివృద్ధి పనులు మొదలు పెట్టి జనవరిలో పెద్ద ఎత్తున మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి కోరుకొని అందుకు ఆలోచించే వారితో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి టూరీజం అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఆయనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రముక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సద్దుల చెరువు మినీట్యాంక్బండ్కు నిధులు కేటాయించి నూతనంగా డబుల్ బోట్లను తీసుకొచ్చామని ఇందులో పైన కింద ఒకేసారి 150మంది ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, దేవిరెడ్డి రవిందర్రెడ్డి, రాచర్ల కమలాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, ఆకారపు మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ తుర్కల మద్దికుంట గ్రామ శివారులోని బొజ్జమర్లగుట్ట స్థలంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ రామస్వామి, టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి నలుగురు వ్యక్తుల నుండి 11,560/- రూపాయలు నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.నిందితుల వివరాలు. కళ్లెం జితేందర్ రెడ్డి, కాచాపూర్. వట్టు లక్ష్మ నారాయణ, కాచాపూర్. ఇప్పలపల్లి రవీందర్, చందపల్లి. దుగ్గంపూడి రవీందర్ రెడ్డి, నిమ్మనపల్లి.పరారీలో ఉన్న నిందితుల వివరాలు. సది, దేవునిపల్లి .నాగరాజు, ముదిరాజ్ ,తుర్కల మద్దికుంట.పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు , పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ వారికి అప్పగించారు..

## ఈనెల 24న కార్తీక వన సమారాధన.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 24 ఆత్మకూర్ (ఎస్) మండలం పాత సూర్యాపేట స్టేజి వద్దగల శ్రీ సంతోషిమాత ఫల వృక్షేత్రంలో కార్తీకమాస వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ లు తెలిపారు. ఆదివారం దేవాలయ ప్రాంగణంలో 22 వ కార్తీక వన సమారాధన కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 21 ఏళ్లుగా కార్తీక మాసం వనభోజనాలు భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా కార్తీక వన సమారాధన సందర్భంగా సంతోషి మాత పూజ, తులసి పూజ, ఆమలక పూజ ,పార్ధీవ లింగాభిషేకం శివలింగా కృతిలో దీపోత్సవం, గంగా నది దీపోత్సవం ఆటల పోటీలు, సాంస్కృత కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు కాశీ నుండి తెచ్చిన 108 శివ లింగాలతో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, కార్తీక మాసంలో విశేష మైన శ్రీ రమా సహిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని తరించాలన్నారు. ఈనెల 15న శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ,సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము అన్నాభిషేకం, శ్రీ సంతోషిమాతకు ఉద్యాపన వ్రతము, వడిబియ్య కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమాల్లో కూడా భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు కోశాధికారి పాలవరపు రామమూర్తి కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్ సోమా శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, బ్రాహ్మ0డ్లపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య,యామా వెంకటేశ్వర్లు, బోనగిరి విజయకుమార్, బ్రాహ్మడ్లపల్లి మనోహర్, బెలిదే వెంకటేశం బజ్జూర్ శ్రీనివాస్ ,దేవాలయ మేనేజర్ బచ్చుపురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయాలను సందర్శించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్

### సుజయ్ పాల్ మహా అద్భుతమైన కట్టడం రామప్ప

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్



ములుగు నవంబర్ 10 : వెంకటాపూర్ మండలంలోని, పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం ఆదివారము ఉదయం హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్జి ఎస్. వి. పి.సూర్యచంద్ర కళ, సీనీయర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్, అదనపు సివిల్ జడ్జి జె.సౌఖ్య , జిల్లా ఎస్పీ శబరిష్ లు పూల బొకేలు మొక్కలతో స్వాగతం పలికారు, ఆలయ అర్చకులు కోమల్లపల్లి హరీష్ శర్మ, మోహన మఠం ఉమాశంకర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ మహా మండపంలో వారిని శాలువాలతో సన్మానించి మహా ఆశీర్వచనం అందజేశారు ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడమని, తో 800 సంవత్సరాల క్రితమే అత్యద్భుతమైన టెక్నాలజీ తో నిర్మించారడానికి తో నీళ్లలో తేలే ఇటుకలు సాంగ్ బాక్స్ టెక్నాలజీ గర్భగుడిలోని లైటింగ్ ప్రతిదీ అత్యద్భుతం అని కొనియాడారు ఇప్పటికంటే నాడే అడ్వాన్స్ టెక్నాలజీ ఆధునికత ఉండడానికి అప్పటి హై హీల్స్ మినీస్ కార్డ్స్ ఇక్కడ రాయిలో సరిగమలు సూక్ష్మ రంధ్రాలు నిదర్శనం అని అన్నారు, జడ్జి దంపతులు ఆలయంలోని ప్రతి శిల్పమును ఫోటోలు వీడియోలు తీసుకున్నారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. ,ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్. పంచాక్షరీ, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. వి. పి సూర్య చంద్ర కళ, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సిహెచ్. రమేష్ బాబు, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి వి. నిర్మల గీతంబా, సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, జిల్లా ఎస్పీ శబ రీష్, ఆర్. డి. ఓ వెంకటేష్, డి.ఎస్పీ రవీందర్, సి. ఐ శంకర్, బార్ అసోసియేషన్ అద్యక్షులు ఎమ్.వినయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కె. సునీల్ కుమార్, ఎస్పై సతీష్, తాసిల్దార్ సదానందం ఆర్ఐ రమేష్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారులు, కోర్టు సిబ్బంది, టూరిజం దేవాదాయ పురావస్తు శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు

# టియుఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గా గుండేటి ఐలయ్య యాదవ్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్య యాదవ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా రెండోసారి ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తరాలు జారీ చేశారు తన నియమాకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారులకి ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో ఒక బలమైన ప్రజాసంఘంగా తీర్చిదిద్దుతామని ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమాన్ని ఆపమని తెలిపారు తనని ఎప్పుడు ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు , ప్రెస్ మిత్రులకి , రాజకీయ పార్టీల నాయకులకు , ప్రజా సంఘాల నాయకులకు , మేధావులకి కృతజ్ఞతలు తెలిపారు.

# బండారి గంగాధర్ ను శుభకార్యానికి ఆహ్వానించిన

## బిసి నాయకులు లింగంపల్లి శంకర్.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 10 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన బీసీ నాయకుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది.అలాగే కందూర్ దర్గా %డ% పుట్టు పంచల కార్యక్రమానికి బిహెచ్ఇయల్ లింగంపల్లి శంకర్ బీసీ నాయకుడు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు, బిజిఆర్ యువసేన సీనియర్ నాయకులు బండారి నాగేష్ ,మరియు తదితరులని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి.



## బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మాహత్మ చారి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మ చారి అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మ చారి ఇంటి వద్ద సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా అధికారులకు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందించి, వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అంతే విధంగా కృషి చేసిందన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు తద్వారా పథకాలు కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ శ్రీదేవి, మహంకాళి యాదగిరి, గుంటిపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిషన్ గౌడ్, చంద్రమౌళి, కంఠం అంజమ్మనారాయణ, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటికి సర్వేన పరిశీలించిన అదనపు కలెక్టర్



ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేర్ మున్సిపాలిటీ కేంద్రంలో సామగ్ర కుటుంబ ఇంటిని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలు సేకరించే ఎన్యూమరేటర్లు ఏ విధంగా వివరాలు సేకరిస్తున్నారు ఎలా పారాలు నింపుతున్నారు.అని ఆయన అనేది సరి చూశారు. సిబ్బంది ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను అన్ని వివరాలను స్వీకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రమణ్యం, తాసిల్దారు లక్ష్మి,పెబ్బేర్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ గణేష్,ఎంఈఓ జయరాములు,చెన్నా రాములు, మూడవ వార్డు సూపర్వైజర్ రాధా, తదితరులు పాల్గొన్నారు

# సర్వే కు ప్రజలు పూర్తి సమాచారం ఇవ్వాలి



మున్సిపాలిటీ కమీషనర్ బి.శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

పట్టణంలో జరుగుచున్న సామజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు పట్టణ ప్రజలు సహకరించి ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమీషనర్ బి .శ్రీనివాస్ అన్నారు.ఆదివారం పట్టణంలోని వివిధ వార్డు లలో 39 వ వార్డులో జరుగుచున్న సర్వేను పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు,39 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మొరిశెట్టి సుధారాణి శ్రీనివాస్ తమ వార్డ్ లో జరుగు చున్న సర్వే ను ఇల్లీలు తిరిగి కమీషనర్ తో కలిసి పరిశీలించారు .గృహయజమానులు తప్పని సరిగి తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు లు, వ్యవసాయ భూమి వున్న వారు ధరణి పాస్ పుస్తకములు దెగ్గర పెట్టుకొని సర్వే లో ఎంట్రీ చేయించుకోవాలి అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ,డీలింగ్ అస్సిటెంట్ గోపారపు రాజు, ఎన్యుమరేటర్లు, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్

## పర్యవేక్షణలో సమగ్ర కుటుంబ సర్వే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా: నవంబర్:10



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే పురపాలక సంఘం హాలియా . దీనిలో భాగంగా ఇట్టి సర్వే పర్యవేక్షణ నిమిత్తమై శ్రీయుత జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ జె . శ్రీనివాస్ వెంట మున్సిపల్ కమిషనర్,యం రామదుర్గా రెడ్డి ,మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ , మరియు అనుముల మండల ఆర్.ఐ గా తో పాల్గొని సర్వేను పర్యవేక్షించడం జరిగింది.

# గురుకులాల10వజోనల్ క్రీడలకుసర్వంసిద్ధం.

ఈ నెల 11 నుంచి 14వ రకు మెదక్ లో క్రీడా పోటీలు.
ఐదు జిల్లాల నుంచి 1100 మంది క్రీడాకారులు రాక.
ఏర్పాట్లను పరిశీలించిన కో ఆర్డినేటర్ సువర్ణ లత.
ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)

మెదక్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల) మైదానంలో సోమవారం నుంచి సిరిసిల్ల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్, ప్రిన్సిపల్ సువర్ణ లత తెలిపారు. ఆదివారం మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగే పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. గురుకుల పాఠశాల, కళాశాల రాష్ట్ర కార్యదర్శి అలుగు వర్షిణి ఆదేశాల మేరకు విద్యార్థులకు, సిబ్బం దికి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కరీంనగర్ రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని 13 గురుకులాలు, కళాశాలల నుంచి 1100 మంది విద్యార్థి నులు పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు. అండర్ 14, 17, 19 మూడు విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. పరుగు పందెం, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, ఐ జంప్, తోపాటు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు, విద్యార్థినులకు, పీఈటీలకు, ఎస్కార్టులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీలను వేశామన్నారు. 13మంది పీడీలు, 13మంది పీఈటీలు పాల్గొంటారని తెలిపారు. క్రీడల నిర్వహణకు 15 కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# నేడు ములుగు జిల్లాకు కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ రాక::

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.




ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.

ములుగు నవంబర్ 10: ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో కన్నాయిగూడెం మండలం, ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమము పై కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించ నున్నారని , జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తెలిపారు.అనంతరం కేంద్ర మంత్రి వెంకటాపూర్ మండలంలోని, నందిపహాఢ్ గ్రామమును సందర్శించి, తదనంతరం ములుగు చేరుకొని, భూపాలపల్లి జిల్లాకు బయలుదేరుతారని ఆయన తెలిపారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించ నున్న సమీక్ష సమావేశంనకు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులందరూ సంబంధిత సమాచారంతో పాటు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమ్మూరి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో గల మూడు ఫంక్షన్ హాల్ లలో జరిగిన నూతన వధూవరుల వివాహ, రిసెప్షన్ వేడుకలలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులకు అక్షింతలేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, జిల్లెల సిద్ధారెడ్డి, బాలకిషన్ గౌడ్,ఆముదల మల్ల రెడ్డి, ఎండి మసూద్, జ్యోతి భాస్కర్, అల్వాల ఎల్లయ్య, జంగిటి నరేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, వెంకట్ గౌడ్,ఎద్దు హరీష్ , రాజేష్, దిడిగ రమేష్, గుర్రపు బాలరాజు, వేముల బాలరాజు,నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

